www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# మంత్రి లోకేష్ చొరవతో ఆర్డీటీకి అనుమతులు

- మంత్రి లోకేష్ కు అభినందనలు

- టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు



**అనంతపురం,మార్చి24.అక్షర టైమ్స్:** కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సేవలు కొనసాగేలా శాశ్వత పరిష్కారం తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు రాయలసీమ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం టిడిపి సెంట్రల్ కార్యాలయంలో నారా లోకేష్ కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటెస్ స్వామిదాస్ మాట్లాడుతూ.. యువగలం పాదయాత్రలో యువనేత నారా లోకేష్ అనంతపురంలో పర్యటించిన సమయంలో ఆర్డిటి సేవలు యధావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నారన్నారు. ఆర్ డి టి సంస్థ అనంతపురం జిల్లాకి ఒక వరం లాంటిదని, టిడిపి ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చిన వెంటనే మంత్రి లోకేష్ ప్రత్యేక చొరవ చూపి ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి అమిత్ షా దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం లభించేలా చేశారన్నారు. రాయలసీమలో భాగ్యాల పండుగ సేవలందిస్తున్న ఆర్డిటిని కొనసాగించేందుకు తీసుకున్న మంత్రి లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఆర్ డి టి సంస్థ 1969 నుంచి లక్షలాదిమంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని, విద్యా, వైద్యం, సంక్షేమం, గ్రామ అభివృద్ధి, క్రీడల్లో ఈ ట్రస్ట్ విశేషమైన సేవలు అందిస్తున్నారు. పేదల జీవితాల్లో విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి ద్వారా మార్పులు తీసుకురావాలన్న కూటంతో అజెండా ఆర్డిటి లక్ష్యం కూడా ఒకటే అన్నారు. ఆర్ డి టి వి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ తొలగించకుండా కేంద్రం నిలిపివేస్తే వైసిపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. దశాబ్దాలుగా పేదల కోసం సేవలందిస్తున్న ఈ సంస్థ నేడు మళ్ళీ తన కార్యకలాపాలను లేదా కొనసాగిస్తుందంటే అది కూటమి ప్రభుత్వం సర్వతోనే సాధ్యమైందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# కష్ట కాలంలో చేయూత - కత్తెర పురుగుపై 'లింగాకర్షక' విజయం



**పెద్దవడుగూరు,మార్చి24.అక్షర టైమ్స్:** మాకు జీవన ఆధారం వ్యవసాయం. బాల రంగయ్య, మాది కమ్మవారిపల్లె గ్రామము,మాది పెద్దపప్పూరు మండలం , గ్రామములో అందరికీ సరాసరి రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మేము ప్రతీ ఏడాది మొక్కజొన్న ని సాగు చేస్తాము, అలాగే ఈ ఏడాది కూడా 2 ఎకరాల్లో మొక్కజొన్న వేసినాము , విత్తనం బాగా మొలకెత్తింది. కానీకొద్ది రోజులకు ప్రత్యేక వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్న లో కత్తెర పురుగు ఎక్కువగా వచ్చింది. ఆకులను జల్లెడలా మార్చేస్తూ, మొవ్వలోకి చేరి పంటను నాశనం చేస్తున్న తరుణంలో పట్టుదలతో పోరాడి విజయం సాధించాను. మా గ్రామ రైతులకు అందరికీ ఇదే సమస్య గా మారింది. ఎక్కువగా మందులు వాడి అధిక ఖర్చుకు దారి తీసేవిధంగా మారింది. ఈ సమయములో రిలయన్స్ ఫౌండేషన్ వారి సహకారంతో నివారంచగలగినాను. దీని నివారణకు మరియు కట్టడి చేయడానికి పలు సూచనలను మరియు సలహాలను తెలియచేసినారు. మొక్కజొన్న పంట తొలి దశలోనే కత్తెర పురుగు ఉధృతి పెరిగింది.కేవలం రసాయన మందులు వాడటం వల్ల ఖర్చు పెరగడమే కాకుండా, పురుగులు వాటికి అలవాటు పడి చావడం లేదు. సరైన సమయంలో నివారించకపోతే మొత్తం దిగుబడి కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. అప్పుడు నేను కేవలం పురుగుమందులపైనే ఆధారపడకుండా, శాస్త్రీయ పద్ధతిలో లింగాకర్షక బుట్టల ప్రాధాన్యతను గుర్తించాను. పొలంలో అక్కడక్కడా లింగాకర్షక బుట్టలను అమర్చడం ద్వారా పురుగుల ఉధృతిని ముందే గమనించారు. ఈ బుట్టల ద్వారా మగ రెక్కల పురుగులను ఆకర్షించి పట్టుకోవడం వల్ల, పురుగుల సంతానోత్పత్తి చక్రం విచ్ఛిన్నమైంది. ఖరీదైన పురుగుమందుల వాడకాన్ని తగ్గించి, తక్కువ ఖర్చుతోనే సమర్థవంతమైన ఫలితాన్ని పొందారు. అందువలన సకాలంలో ట్రాప్స్ ఏర్పాటు చేయడం వల్ల కత్తెర పురుగు మొవ్వ వరకు చేరకుండా అరికట్టగలిగారు. దీనితో పాటు 1500ప్రావీ వేప నూనెను లీటరు నీటికి 5 మి.లీ. కలిపి పిచికారీ చేయాలి. ఇది గుడ్లు పొదగకుండా మరియు చిన్న లార్వాలను నిరోధించడానికి సహాయపడింది. తర్వాత విషపు ఎరను 10 కిలోల తవుడు, 2 కిలోల బెల్లం , 2-3 లీటర్ల నీరు కలిపి 24 గంటలు పులియబెట్టాలి. దీనికి 100 గ్రాముల థయోడికార్బ్ కలిపి, చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేయాలి. ఇది రాత్రిపూట బయటకు వచ్చే పురుగులను సమర్థవంతంగా నివారిస్తుంది. ఈ యొక్క సస్యరక్షణ 1500 నుండి 2,000 రూపాయలతో ఉధృతి తగ్గించగలగినాము. అలాగే మాకు మొక్కజొన్న పంట అయ్యేవరకు మాకు సహాయంగా రిలయన్స్ ఫౌండేషన్ అండగా ఉన్నారు. వీరి సహకారముతో 2 ఎకరాల్లో 40 క్వింటాళ్ల దిగుబడిని సాధించగల్గినము. అలాగే ఎప్పుడు 34 క్వింటాళ్లు వచ్చే మొక్కజొన్న పంట దిగుబడిని 6 క్వింటాళ్లు అధికంగా సాధించగల్గినాము. అదనంగా దాదాపుగా 20 వేల రూపాయలు మిగిలినాయి. అంటే ఒక క్వింటాలు 1700 రూపాయలు అమ్మినాము. సాంకేతికంగా పురుగుల మరియు యాజమన్య పద్ధతులను తెలిసికోగల్గినము.మొక్కలు ఆరోగ్యంగా ఎదిగి, పచ్చదనంతో కళకళలాడాయి. పురుగుల తాకిడి తగ్గడం వల్ల కంకులు బలంగా ఊరాయి. దీనివల్ల గతంతో పోలిస్తే దిగుబడి గణనీయంగా పెరిగింది. మా గ్రామములోని మొక్కజొన్న రిలయన్స్ ఫౌండేషన్ డిజిటల్ ఫార్మ్ స్కూల్ గ్రూప్ ఏర్పాటు చేసి మాకు ఫోన్ లో వాట్సాప్ గ్రూప్ ద్వారా పంట సాగుకు సంభందించి అమూల్యమైన సలహాలు మరియు సూచనలను అందజేస్తున్న రిలయన్స్ ఫౌండేషన్ వారికి మా గ్రామస్తులందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు.

# రెండేళ్లలో రూ.10 కోట్లతో పట్టణఅభివృద్ధి : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు




**రాయదుర్గం,మార్చ్24.అక్షర టైమ్స్:** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలోనే రాయదుర్గం పట్టణాభివృద్ధికి రూ. 10 కోట్ల మేర ఖర్చు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలో రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆరు వార్డుల పరిధిలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన అక్షరం అండగా.. అభివృద్ధే అజెండాగా... కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ వార్డుల్లో గుర్తించిన ప్రజా సమస్యలను పలువురు ఎమ్మెల్యేకు వివరించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల పక్షాన బాధ్యతాయుత పాత్రను ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యాజమాన్యం పోషిస్తోందన్నారు. న్యాయాన్ని బతికించడానికి, ప్రజా సమస్యలను గట్టిగా ప్రభుత్వానికి వినిపించడానికి ప్రయత్నం చేస్తూనే ఉంటుందన్నారు. పట్టణంలోని ఆరు వార్డుల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు, ఇక్కట్లను గుర్తించి తమ దృష్టికి తీసుకొచ్చిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జిల్లా ప్రతినిధులు సురేష్, రామకృష్ణ వారి సిబ్బందిని ఆయన అభినందించారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రధానంగా ప్రధాన రహదారుల విస్తరణతో పాటు రైల్వే వంతెనల నిర్మాణ పనులను చేపట్టామన్నారు. ఆ తర్వాత ఐదేళ్ల జగన్ పాలనలో అభివృద్ధి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడంతో ఈ రెండేళ్ల కాలంలోనే సుమారు రూ. 10 కోట్లతో అభివృద్ధి పనులువేగమందుకున్నాయన్నారు. అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి సమస్య పరిష్కారానికి వీటిని ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల కొరత తీవ్రంగా తీవ్రంగా ఉన్నా, రాయదుర్గం మున్సిపాలిటీకి తగిన ఆదాయం కొరవడినా, చంద్రబాబు సహకారంతో అభివృద్ధి పనులు మాత్రం వేగంగా సాగుతున్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో రహదారులను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఆక్రమణలను తొలగించడానికి ప్రయత్నిస్తుంటే న్యాయపరమైన అవరోధాలు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజల కోరిక మేరకు కొత్త అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం జరుగుతోందన్నారు. అలాగే 'అమృత్-2' కింద రూ. 78 కోట్లతో ఆరు వేల కొత్త కుళాయి కనెక్షన్లు ఇవ్వబోతున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో పట్టణ ప్రజలకు ఎటువంటి తాగునీటి సమస్య ఎదురుకాకుండా చూస్తామన్నారు. పట్టణంలో అర్హులకు కొత్త పింఛన్లు, పక్కా ఇళ్లు, తాగునీటి సౌకర్యం, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నానన్నారు. రాబోయే వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి చూపిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ టశీకశాల హనుమంతు, మాజీ కౌన్సిలర్లు కురుబ ప్రశాంతి, బండి భారతి,కడ్డిపూడి మహబూబ్ బాషా, డబ్బిడి శివ తదితరులు పాల్గొన్నారు.


# కూటమి ప్రభుత్వమే ఆర్డీటీ ఎఫ్.సి.ఆర్.ఎ రెన్యూవల్ చేయించింది

- ఆర్డీటీ సేవలు యధాతతంగా కొనసాగుతాయి టీడీపీ నాయకులు



**కళ్యాణదుర్గం,మార్చి24.అక్షర టైమ్స్:** అనంతపురం జిల్లాలో 60 ఏళ్లుగా బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తున్న ఆర్డీటీ ఎఫ్సిఆర్ఎ రెన్యూవల్ చేయకుండా ఆపడంతో ఆర్డీటీ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి.గత ప్రభుత్వంలో కనీసం పట్టించుకోకపోవడంతో ఆర్డీటీ సేవలు ప్రశ్నర్థకంగా మారాయి.తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి అక్కడి నుంచి కేంద్ర మంత్రుల వద్దకు అనేక మార్లు వెళ్లి జిల్లాలో ఆర్డీటీ యొక్క సేవలు తద్వారా లబ్ది పొందే పేద వారి గురించి తెలియజేసి ఆర్డీటీకి ఎఫ్సిఆర్ఎ రెన్యూవల్ అయ్యేలా చేయడంతో సంబరాలు జరుపుకున్నారు.ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో ప్రజావేదిక నందు టీడీపీ సీనియర్ చౌలం మల్లికార్జున, కర్లకుంట రామాంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, ధనుంజయ, పాలబండ్ల శ్రీరాములు, శివన్న, టీఆర్ తిప్పేస్వామి, పట్టణ అధ్యక్షులు మాదినేని మురళి, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, బీఎస్ ఎన్ ఎల్ అడ్వైసరీ కమిటీ మెంబర్ అమర రామ్మోహన్ చౌదరి, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, డైరెక్టర్లు ధనుంజయ నాయక్, కుబేర్ యాదవ్, ఓబయ్య, నాయకులు రామరాజు, తలారి సోమశేఖర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, అక్కమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మాజీ వైస్ ఎంపీపీ చిత్తప్ప, వెంకటేషులు, కొత్తపల్లి గోవిందరెడ్డి, మాజీ కౌన్సిలర్ కొల్లాపురి, వెట్టి హనుమంతరాయుడు తదితరులు మీడియా సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొంత మంది కేవలం రాజకీయంగా లబ్ది పొందాలనే ఉద్దేశ్యంతోనే గత ప్రభుత్వంలో ఆగిన ఎఫ్సిఆర్ఎ రెన్యూవల్ పై ఇప్పుడు రాద్ధాంతం చేశారని, కానీ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఎన్నికైన వెంటనే ఆర్డీటీ సంస్థ చేస్తున్న సేవలను తెలుపుతూ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాకు లేక రాయడంతో పాటు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలను కలుపుకుని అనేక మార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ద్వారా ఢిల్లీకి వెళ్లి ఆర్డీటీ సేవలు పునరుద్దరించేందుకు కృషి చేశారని నేడు రెన్యూవల్ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం హర్షనీయమని,టీ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడే అందుకోసం కృషి చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చిత్ర పాటలకు పాలాభిషేకం చేసి ఆర్డీటీ ఆసుపత్రి వద్ద ఉన్న ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల చేసి ఘన నివాళులు అర్పించారు.

# విద్యార్థుల మధ్యాహ్న భోజనంపై అవమానకర వ్యాఖ్యలు చేసిన గరికపాటి నరసింహరావు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి




- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ

**అనంతపురం,మార్చ్24.అక్షర టైమ్స్:** విద్యార్థుల మధ్యాహ్న భోజనంపై గరికపాటి చేసిన అవమానకర వ్యాఖ్యలు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) తీవ్రంగా ఖండిస్తూ గరికపాటి చిత్రపటాలను చించివేస్తే నిరసన తెలిపారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కేవలం ఆహారం మాత్రమే కాదు అది వారి ఆరోగ్యం, విద్యాభ్యాసం, భవిష్యత్తుకి బలమైన ఆధారం. అలాంటి కీలకమైన పథకంపై పిల్లల కేవలం కోడిగుడ్డు కోసమే పాఠశాలలకు వస్తున్నారని, చదువు మిధ్య అయిపోయిందని తక్కువగా మాట్లాడటం విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, సమాజంలో అసమానతలను మరింత పెంచే చర్యగా భావించాల్సి ఉంటుంది.గరికపాటి చేసిన వ్యాఖ్యలు విద్యార్థుల గౌరవాన్ని కించపరచడమే కాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకోలేని ధోరణిని ప్రతిబింబిస్తున్నాయి.విద్య అనేది ప్రతి ఒక్కరికీ హక్కు. ఆ హక్కును వినియోగించుకునే విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం ఒక ముఖ్యమైన సంక్షేమ చర్య. దానిని అవమానించడం అనేది సమాజంలోని బలహీన వర్గాలపై దాడి చేసినట్టే. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు యూనిఫామ్ అసలు ఎందుకు ఇవ్వాలని మాట్లాడ్డం సిగ్గుమాలిన చర్య, అవి విద్యార్థులకు అందించడం ప్రభుత్వ బాధ్యత అనే విషయం గరికపాటి గుర్తుంచుకోవాలి. గరికపాటి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం అవుతాయి. నారా లోకేష్ గారు తక్షణమే ఈ విషయంపై స్పందించాలి, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన పథకాలపై అవమానకర వ్యాఖ్యలు చేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయుడు జిల్లా కోశాధికారి ఆంజనేయులు నగర అధ్యక్షులు మంజునాథ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నగర నాయకులు నాని సమీర్ సోమేశ్ కార్తీక్ ఉమేష్ అక్బర్ ఆంటోనీ వినోద్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ వలనే ఆర్డీటీకీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్

- ఆ రోజు నుంచి మంత్రి లోకేష్ దీనిపై బలంగా నిలబడ్డారు

- ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆనందం

- ఆర్డీటీ సంస్థకు ఎలాంటి ఆటంకాలు ఉండబోవన్న ఎమ్మెల్యే సునీత



**రాప్తాడు,మార్చి24.అక్షర టైమ్స్:** ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి వలనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ జరిగిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కి ఆమోదం తెలపడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గత 50ఏళ్లుగా ఆర్డీటీ సంస్థ జిల్లాలో అందిస్తున్న సేవలు వెలకట్టలేనవన్నారు. వేలాది మంది పేదల జీవితాల్ని మార్చిన సంస్థ ఆర్డీటీ అన్నారు. విద్య, వైద్య, వ్యవసాయం, క్రీడల్లో వారు చేసిన సేవలు ప్రభుత్వంతో సమానంగా ఉన్నాయన్నారు. అలాంటి సంస్థకు గత ప్రభుత్వ హయాం నుంచి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇది తమ దృష్టికి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను కలిసి పరిస్థితి వివరించామన్నారు. జిల్లా ఎమ్మెల్యేలంతా ఢిల్లీకి వెళ్లగా అక్కడ ప్రత్యేకంగా ఒక ఎంపీని నియమించి.. ఆర్డీటీ ఫైల్ ను ముందుకు కదిలేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిచ్చారన్నారు. ఆ తర్వాత మంత్రి నారా లోకేష్ కూడా దీనిపై బలంగా నిలబడ్డారన్నారు. తాము ఆయన దృష్టికి సమస్య తీసుకెళ్లినప్పుడు మీరంతా ధైర్యంగా ఉండాలని.. కచ్చితంగా ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ తీసుకొస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన పలుసార్లు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాను కలిసి పరిస్థితిని వివరించారన్నారు. ఇప్పుడు రెన్యూవల్ గా అనుమతులు రావడంతో జిల్లా ప్రజల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. దీని కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో ఆర్డీటీ సంస్థకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# నేడు యాడికి రానున్న జెసి ప్రభాకర్ రెడ్డి



**యాడికి,మార్చి24.అక్షర టైమ్స్:** మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయానికి సంబంధించి అన్యక్రాంతమైన స్వామివారి భూముల గురించి చర్చించేందుకు నేడు జేసీ ప్రభాకర్ రెడ్డి యాడికి గ్రామం విచ్చేయుచున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున గ్రామప్రజలు, నాయకులు, శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం వద్దకు విచ్చేసి సమావేశంలో పాల్గొనాలని కోరారు.

# ఆర్డీటికి ఎఫ్.సీ.ఆర్.ఏ పునరుద్ధరణ పట్ల హర్షం

- మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన డా.నల్లాని



**అనంతపురం,మార్చి24.అక్షర టైమ్స్:** తెలుగు రాష్ట్రాల్లో 50 సంవత్సరాలకు పైగా విశేషసేవలందిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్.డీ.టి) మళ్లీ విదేశీ నిధులను పొందేలా అనుమతులను పునరుద్ధరించడం పట్ల ప్రముఖ సామాజికవేత్త, రచయిత్రి, కేంద్ర ప్రభుత్వ 'రాజ్య మహిళా సమ్మాన్' అవార్డు గ్రహీత డాక్టర్ నల్లాని రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. లక్షలాదిమంది తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషించేలా ప్రత్యేకకృషి చేసి, ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ సాధించిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు డా. నల్లాని ధన్యవాదాలు తెలిపారు. ప్రజల జీవితాల్లో కీలక భాగమైన ఆర్డీటీ సేవలు ఇకపై యథావిధిగా కొనసాగుతాయన్నారు. ఈ సేవలు నిరంతరాయంగా అందేలా చూడాలని మాట ఇచ్చిన మంత్రి లోకేష్ తన మాటను నెరవేర్చాడని ఆమె ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వంతో జరిగిన సంప్రదింపుల్లో, పేదల ఇళ్లలో వెలుగు నింపడం, నిరుపేద పిల్లల విద్య, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సాధికారత, వైద్య సేవలందించడంలో ఆర్డీటీ దశాబ్దాలుగా చేస్తున్న విశేష కృషిని లోకేష్ వివరించడం అభినందనీయమన్నారు. ఆర్డీటీకి ఉన్న అడ్డంకులు తొలగిపోయి, ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సీ.ఆర్.ఏ) ప్రకారం ఆర్డీటీ రెన్యువల్ పూర్తి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, అధికారులందరికీ డాక్టర్ నల్లాని రాజేశ్వరి ధన్యవాదములు తెలిపారు. అనేక దశాబ్దాలుగా సేవాస్ఫూర్తితో పనిచేస్తున్న ఆర్డీటీ నిర్వాహకులు అన్నే ఫెర్రర్, మాంచో ఫెర్రర్, విశా ఫెర్రర్ తదితరులకు డాక్టర్ నల్లాని రాజేశ్వరి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# చిన్నయసూరి రచనలు గొప్పవరం

- డాక్టర్ తూమాటి సంజీవరావు



**అనంతపురం,మార్చి24. అక్షర టైమ్స్:** చిన్నయసూరి నీతి చంద్రిక, బాల వ్యాకరణం తెలుగుజాతికి వర ప్రసాదం అని ప్రముఖ సాహితీ వేత్త, చెన్నపురి తెలుగు అకాడమీ మేనేజింగ్ ట్రస్టీ డా.తూమాటి సంజీవరావు అన్నారు. మంగళవారం అనంతపురం ప్రభుత్వ కళాశాల, తెలుగుశాఖ, మరియు తెలుగుభాషా వికాస ఉద్యమం సంయుక్త ఆధ్వర్యంలో "చిన్నయసూరి వైదుష్యం" పుస్తకావిష్కరణ జరిగింది. సభాధ్యక్షులు, తెలుగు శాఖాధిపతి డా.అంకె శ్రీనివాస్ చిన్నయసూరి బాల వ్యాకరణం రచించడానికి పడిన శ్రమను వివరించారు. పుస్తక సమీక్షకులు కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు అధ్యాపకులు డా. మల్లిపూడి రవిచంద్ర పుస్తకంలో చిన్నయసూరి గురించి వివిధ ప్రముఖుల అభిప్రాయాలను తెలియజేస్తూ, జీవించి ఉంటే ఈనాటి ఆధునిక శిష్ట వ్యావహారిక తెలుగుభాషకు కూడా వ్యాకరణం రచించిఉండేవాడని కొనియాడారు. ఆత్మీయ అతిథి కె ఎస్ రామారావు చిన్నయసూరి బాలవ్యాకరణం ఈనాటి తరాలకు కూడా గొప్పగా ఉపయోగపడుతుందని, కొత్త ఆలోచనలను రేకెత్తిస్తుందని వివరించారు. చెన్నపురి తెలుగు అకాడమీ కార్యదర్శి తిరునగరి భాస్కర్ బాల వ్యాకరణం ప్రశస్తి ని వివరించారు. తెలుగుభాషా వికాస ఉద్యమం సంయోజకులు డా.జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి సభాసమన్వయం చేశారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డా.హేమమాలిని, డా.మదన్ మోహన్, డా.వై. అంజన రెడ్డి, డా.మీసరగండ తరళజ్యోత్స్న, రియాజుద్దీన్, డా.జూటూరు షరీఫ్, కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# రబిలో పంటలను ఆడిట్ చేయాలి



**పెద్దవడుగూరు,మార్చి24.అక్షర టైమ్స్:** రబీలో సాగుచేసిన పంటలను ఆడిట్ చేసే విధంగా చూడాలని సిబ్బందికి శాస్త్రవేత్తలు సూచించారు. పెద్దవడుగూరు లోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రబీ లో సాగుచేసిన రైతుల వివరాలు పంటల సాగు వివరాలను ఎప్పటికప్పుడు ఈ క్రాప్ చేసి వాటి ని ఆడిట్ చేసేలా ప్రభుత్వము చూస్తుందని ఎందుకు రైతులు కూడా సహకరించాలని కెవికె ప్రధాన శాస్త్రవేత్తలు మల్లీశ్వరి కిషోర్ కుమార్ తెలియజేశారు అనంతరం పత్తి పంట సాగులో మెలకువలను భూసార పరీక్షలు రసాయన ఎరువుల వాడకం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో ఏడిఏ వెంకట రాముడు ఏవో మునికృష్ణ ఏఈఓ సునీత సిబ్బంది మానస శిరీష మౌనిక తదితరులు పాల్గొన్నారు

## ఎద్దులపల్లి గ్రామంలో సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం



**పామిడి,మార్చి24.అక్షర టైమ్స్:** పామిడి మండలంలోని ఎద్దులపల్లి గ్రామంలో మంగళవారం సుంకలమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆదివారం నుండీ 3రోజుల పాటు ప్రతిష్ఠ తంతుప్రముఖ వేదపండితులు రామనాథశర్మ, ఎద్దులపల్లి నాగరాజాశర్మ బృందం వారు చేపట్టారు. కళాశస్థాపన,జల,ధాన్య, శాయ్యాదివాసాలు, గణపతి, నవగ్రహ, చండీ హోమాలు, చండీ పారాయణం తదితర ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించి, మంగళవారం గర్భగుడిలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం పూర్తి కావడంతో అశేష భక్త జన సమక్షంలో ఈ కార్యక్రమాలను శాస్త్రోత్తంగా భక్తిశ్రద్ధలతో నిష్ఠ గరిష్టలై నిర్వహించారు.

## ఆర్ డి టి రెన్యువల్ పై హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేసిన తెదేపా శ్రేణులు



**చెన్నేకొత్తపల్లి,మార్చి24.అక్షర టైమ్స్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి ఆదేశాల మేరకు పేదల ఆపన్న హస్తం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ యొక్క ఎఫ్ సి ఆర్ ఏ ప్రక్రియ కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేసిన సందర్భంగా. అందుకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ జీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీటీ సేవలను టీడీపీ నాయకులు కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి ,మాజీ ఎంపీపీ అంకె అమరేంద్ర, వడ్డే దుర్గ, ఎజ్జె శంకర్ ,బెస్త నాగార్జున, ఈడిగ చెన్నకేశవ గౌడ్, గేట్ నాగరాజు, కాన శివారెడ్డి ,గురు ప్రసాద్, వెంకటేష్, శివ ,చందమూరు ప్రభాకర్, ఆదినారాయణ, రంగారెడ్డి , మల్లికార్జున, గేట్ శంకర, నరసింహులు చెన్నేకొత్తపల్లి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని అంతం చేద్దాం : మెర్సీ జ్ఞాన సుధ



**రాయదుర్గం,మార్చ్24.అక్షర టైమ్స్:** ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా మంగళవారంస్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ డా" మెర్సీ జ్ఞన సుధ మరియు టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.రమేష్ మాట్లాడుతూ టీబీ ని అంతం చేద్దాం టీబీ ఓడిపోతుంది దేశం- గెలుస్తుంది అనే నినాదంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి బయలుదేరి పాత బస్టాండ్ ఆవరణంలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా 2026 మార్చి 24 టీబీ డే సందర్భంగా (టిబి ఎంబీఏ 2.0) వందరోజుల టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం కూడా ప్రారంభం చేయడం జరిగింది. టీబీ ఎంబీఏ 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ కూడా గళ్ళ పరీక్ష అలాగే ఛాతి ఎక్సరే చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఎంకె సత్యనారాయణ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్ధారణ వ్యక్తి క్రమం తప్పకుండా మందులు వాడటం వలన వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు అలాగే నిక్షయ్ పోషణ యోజన (ఫ్రీ )పౌష్టికాహార నిమిత్తం ప్రతినెలకు వెయ్యి రూపాయల చొప్పున 6 నెలలకు గాను 6000/- ప్రభుత్వం సహాయం అందిస్తుందని టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి.శ్రీకాంత్ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో హోమియో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగజ్యోతి ,నర్సింగ్ సూపరింటెండ్ రమణమ్మ మరియు టీబీ సిబ్బంది టీబి ల్యాబ్ సూపర్వైజర్ ఎంకె సత్యనారాయణ, టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి శ్రీకాంత్ నాయక్ మరియు ఐసిటిసి కౌన్సిలర్ కె కృష్ణమూర్తి ఐసిటిసి ఎల్టి అల్తాఫ్ హుస్సేన్ , హెల్త్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు ,మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది,బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్లు శ్రీనివాసులు , వరప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం : ఎమ్మెల్యే కాలవ






**గుమ్మఘట్ట,మార్చ్24.అక్షర టైమ్స్:** రైతు సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవబిపీఎం కిసాన్ పథకం ద్వారా ఏటా మూడు విడతల్లో నేరుగా రైతు ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేస్తోందన్నారు. గుమ్మగట్ట మండలం పులకుంట గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి అన్నదాత సుఖీభవ లబ్ధిదారులను పలకరించారు. ప్రతి రైతు కుటుంబం ఆత్మాభిమానంతో గౌరవంగా బతకాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షన్నారు. పంట కాలంలో పెట్టుబడుల కోసం ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించకుండా ప్రభుత్వం రూ.20వేల పెట్టుబడి రాయితీ నేరుగా రైతుల అకౌంటుకు జమ చేయడం జరుగుతోందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు కలిసి డబుల్ ఇంజిన్ సర్కార్లా రైతుల అభివృద్ధికి కంకణం కట్టుకున్నారన్నారు. రైతులు ధైర్యంగా పంట పొలాల్లో వ్యవసాయం చేస్తుంటే ఏఇబ్బంది ఎదురైన అండగామేమున్నామన్నారు. సబ్సిడీ ఎరువులువిత్తనాలుఅందజేయడంతో పాటు పంట ఆఖరిలో గిట్టుబాటు ధర లేనప్పుడు పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడం జరుగుతోందన్నారు. దాంతో బహిరంగ మార్కెట్లో పంట విలువ పెరిగే అవకాశం ఏర్పడుతుందన్నారు. లబ్ధి పొందిన కొందరు రైతులతో ఎమ్మెల్యే వ్యక్తిగతంగా కలుసుకుని ఈ నగదు వారికి ఎలా ఉపయోగపడిందో అడిగి తెలుసుకున్నారు. రైతుకు ప్రతి సందర్భంలోనూ కొండంత అండగా నిలుస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి అన్నదాతలు అండగా ఉండాలని కాలవ విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలవ సన్నన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ దానవేంద్ర,కెపి దొడ్డి నాగరాజు, మాజీ కన్వీనర్ గిరిమల్లప్ప, చెన్నప్ప, సంజీవ, వీరాపురం సత్తి,తదితరులు పాల్గొన్నారు.

# ముదిగల్లులో ఘనంగా దూడల ప్రదర్శన

# పశుపోషకులకు ప్రోత్సాహకాల వెల్లువ

**- పశు సంవర్ధక శాఖ జి.వెంకటేష్**



**కళ్యాణదుర్గం,మార్చి24.అక్షర టైమ్స్:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దూడల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, సుమారు 50 ఆడ దూడలు పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. పాడి పరిశ్రమ అభివృద్ధి లక్ష్యంగా, దూడల సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు.రైతులకు ప్రోత్సాహకాలు -- ఉపయోగకరమైన పంపిణీ ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి రైతుకు దూడల ఆరోగ్యం, పెరుగుదల దృష్ట్యా ముఖ్యమైన వస్తువులను అందజేశారు: మినరల్ బ్రిక్స్ అవసరమైన ఖనిజ లవణాల కోసం స్టీల్ బేసిన్లు మేత, నీటి సౌకర్యం కోసం లివర్ టానిక్ జీర్ణశక్తి పెంపు కోసం అదనంగా, ప్రదర్శనలో అత్యుత్తమంగా నిలిచిన టాప్-3 దూడల యజమానులకు ప్రత్యేక బహుమతులు అందించి సత్కరించారు.పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖకు చెందిన పలువురు అధికారులు పాల్గొని రైతులకు మార్గదర్శకత్వం అందించారు జి. వెంకటేష్ (జుూ, ఘూణూ) ఎస్. ఉమామహేశ్వర్ రెడ్డి (ణణ, ఉరవకొండ) టి. కిరణ్ కుమార్ రెడ్డి (ూణ, కళ్యాణదుర్గం) కె. నాగలింగేశ్వర్ రెడ్డి (ూణ, సెట్టూరు)డా. మంజునాథ్ (వాూ, ముదినాయనపల్లి) బి. ప్రసాద్ (వాూ, కుందుర్పి) శ్రీరామమూర్తి (ూూ), ఎల్.టి. గుల్జాద్ (ూ) సహకరించిన సిబ్బంది పశుసంవర్ధక సహాయకులు హేమంత్, వరలక్ష్మి, రంగమ్మ, శశికళ, తిమ్మరాజు, సాయి, గోవిందప్ప, శివలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. అధికారుల సందేశంఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ఆడ దూడలను శాస్త్రీయ పద్ధతుల్లో పెంచితే అవి వేగంగా ఎదిగి, ఉత్తమ పాడి పశువులుగా మారతాయని తెలిపారు. దీని ద్వారా రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని చెప్పారు పంపిణీ చేసిన మినరల్ బ్రిక్స్, టానిక్స్‌ను సక్రమంగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ముదిగల్లులో జరిగిన ఈ దూడల ప్రదర్శన రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదపడేలా నిలిచింది.

## పేదలకు ఇళ్లు -- భూములు వెంటనే మంజూరు చేయాలి

**- సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కు వినతి పత్రం**



**కళ్యాణదుర్గం,మార్చి24.అక్షర టైమ్స్:** పేద ప్రజలకు గూడు కల్పించాలన్న డిమాండ్‌తో సిపిఐ నాయకులు ఆందోళన చేపట్టారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల భూమిలో పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, భూమిలేని నిరుపేదలకు సాగుభూమి కేటాయించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఇల్లు స్థలాల సాధన కోసం కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ఐదు మండలాలు మరియు పట్టణంలో పేదలకు తగిన స్థలాలు కేటాయించి, ఇంటి నిర్మాణానికి కనీసం రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల నుంచి వసూలు చేసిన లక్షల రూపాయలను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో ఒక్క సెంటు చొప్పున కేటాయించిన వైయస్సార్ లేఔట్లను రెండు, మూడు సెంట్లకు విస్తరించి లబ్ధిదారులకు కేటాయించాలని సూచించారు. అలాగే ఖాళీగా ఉన్న ప్లాట్లను వెంటనే అర్హులైన వారికి ఇవ్వాలని తెలిపారు. ఇక బాడుగ ఇళ్లలో ఉంటున్న పేదలకు ప్రభుత్వం అద్దె భారం కూడా భరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆంజనేయులు, తిమ్మరాయుడు, బుడెన్, శ్రీనివాస్ నాయక్, రామదాసు, ఈరన్న, రఘువీర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం

## భారీ అవగాహన ర్యాలీ : ఆర్డీఓ వసంత బాబు





**కళ్యాణదుర్గం,మార్చి24.అక్షర టైమ్స్:** ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నుండి టీ సర్కిల్ వరకు భారీ అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ ర్యాలీని ఆర్డీవో వసంత బాబు మరియు డాక్టర్ రాజేష్ కుమార్ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, టిబి ఒక ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ, ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధి. ప్రజలు భయపడకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనలు కచ్చితంగా పాటిస్తే ఆరోగ్యంగా జీవించవచ్చు అని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కుమార్ టిబి లక్షణాలు, నివారణ చర్యలు, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చికిత్సపై వివరించారు. ముఖ్యంగా రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ర్యాలీలో సూపర్‌వైజర్లు సత్యనారాయణ శివ కుమార్ ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, అలాగే రీడ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. టిబిని జయిద్దాం టిబి నయం అవుతుం ది వంటి నినాదాలతో గ్రామంలో చైతన్యం కల్పించారు. పోస్టర్లు, ప్లకార్డులతో ప్రజలకు టిబి గురించి సరైన సమాచారం అందిస్తూ ర్యాలీ నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో టిబి పట్ల ఉన్న అపోహలు తొలగి, ఆరోగ్యంపై అవగాహన పెరిగింది చివరగా, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు మరియు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ జాన్సన్ బాబు ఆశ వర్కర్లు సచివాలయం ఉద్యోగులు మున్సిపల్ సిబ్బంది ఆర్టీవో సిబ్బంది ర్యాలీలో పాల్గొని టీవీ రహిత దేశంగా మార్చుకుందాం అని ప్రతిజ్ఞ చేశారు.

# పేదల సంజీవిని ఆర్డిటి..

**ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ సంతోష దగ్గ విషయం**

**- తెదేపా పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్ర**



**సోమందేపల్లి,మార్చ్24.అక్షర టైమ్స్:** కరువు సీమలో పేద ప్రజల ఆరోగ్య సంజీవిని ఆర్ డి టి, నిత్యం వేలాది మంది పేద ప్రజలకు సేవలు చేస్తున్న ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు ఉమ్మడి జిల్లా ప్రజల నుంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెదేపా పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం అక్షర టైమ్స్ తో కూటమి నాయకులు మాట్లాడుతూ గత దశాబ్దాలుగా ఉమ్మడి జిల్లాలోని పేద ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్న ఆర్ డి టి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించకపోవడంతో పేదలకు ఆర్డిటి సమస్య అందిస్తున్న అనేక రకాల సేవలు నిలిచిపోతాయేమో అన్న భయాందోళన పేద ప్రజలలో నెలకొన్నది. ఈ విషయాన్ని ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజా సంఘాలు పలు సందర్భాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారు ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆర్డిటి సంస్థ ఉమ్మడి జిల్లాలో పేద ప్రజలకు అందిస్తున్న సేవలను తెలిపి ఆర్ డి టి సంస్థ ఎస్ సి ఆర్ ఏ పునరుద్ధరించకపోవడం వలన ఉమ్మడి జిల్లాలోని పేద ప్రజలకు ఆర్ డి టి సేవలు నిలిచిపోతే కలిగే నష్టాలను వివరించి తక్షణమే ఎఫ్ సి ఆర్ యపునరుద్ధరించాలని పలుమార్లు విన్నవించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆర్ డి టి సంస్థ ఎస్ సి ఆర్ ఎ పునరుద్ధరిస్తున్నామని మంగళవారం ప్రకటించింది. వేలాదిమంది పేద ప్రజల కుటుంబాలకు ఆరోగ్య సంజీవి అయినా ఆర్ డి టి సేవలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భవిష్యత్తులో కొనసాగాలని కూటమి నాయకుల కోరారు.

# వృద్ధులకు కంటి అద్దాలు పంపిణీ



**తాడిమర్రి,మార్చి24.అక్షర టైమ్స్:** తాడిమర్రి మండలం నార్సింపల్లి గ్రామం లోని వృద్ధాశ్రమం లొ మంగళవారం వృద్దులకు కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు డాక్టర్ హరిత తెలిపారు, ధర్మవరం పట్టణానికి చెందిన ఆత్మీయ ట్ర స్ట సకారం తో డిప్యూటీ డి ఏం అండ్ ఛ్ ఓ డాక్టర్ భాగ్య లక్ష్మి ఆదేశాలు మేరకు 10మంది కి అందచేసి నట్లు కంటి వైద్యులు ఊరుకుందప్ప తెలిపారు, ఈ కార్యక్రమంలొ సి ఓ, లక్ష్మి నారాయణ. సి ఛ్ ఓ. అలేఖ్య, జానకి రామ్. రాంకుమార్. హర్ష, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగా వైభవంగా ఏడుగురు అక్కదేవతల వెలవ గంపల ఉత్సవం!

**- భక్తులతో నిండిన పెద్దరాళ్ల గుట్ట జ్యోతుల కాంతిలో దివ్య వాతావరణం**





**గోరంట్ల,మార్చి24.అక్షర టైమ్స్:** గోరంట్ల మండలం వెంకటరమణపల్లి పంచాయతీ పరిధిలోని శెట్టిచిన్నయ్యపల్లి గ్రామ సమీపంలో ఉన్న పెద్దరాళ్ల గుట్ట వద్ద వెలసిన శ్రీ ఏడుగురు అక్కదేవతల ఉత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. వెలవ గంపలు, జ్యోతుల ఉత్సవం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా వెలవ గంపలు సమర్పించారు. జ్యోతుల కాంతిలో ఆ ప్రదేశం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. కార్యక్రమంలో భాగంగా టీచర్ విశ్వేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి విశేషంగా సేవలందించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎస్.ఆర్. ఆంజనేయులు, చౌడిరెడ్డి, సౌందర్య, కుమ్మరపల్లి రవీంద్రరెడ్డి, పూలేరు హరినాథ్, కంచు రవికుమార్, బండపల్లి రామాంజినేయులు, మలసముద్రం మంజులమ్మ, సావిత్రమ్మ, జయలక్ష్మి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు లోపశువైద్య శిబిరం



**తాడిమర్రి,మార్చి24.అక్షర టైమ్స్:** తాడిమర్రి మండలం ఆత్మకూరు గ్రామం నందుమంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, ధర్మవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి అరుణశ్రీ,అంబటి సతీష్, నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, మండల ప్రెసిడెంట్ బిజెపి రామ్మోహన్ మరియు గ్రామ ప్రజలు వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.పశువులపట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు డాక్టర్ యూనిస్ తెలిపారు, పశువులు వైద్య పరిక్షలు చేసారు,పలురకాల మందులను రైతులకు ఉచితశీగా అందచేశారు.

# విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

**సోమందేపల్లి,మార్చ్24.అక్షర టైమ్స్:** మండల కేంద్రంలో షిరిడి నగర్ కాలనీ ఏర్పాటై దశాబ్దాలు గడుస్తున్నా కాలనీలో విద్యుత్ స్తంభాలు లేక కాలనీ వాసులు విద్యుత్ కనెక్షన్ల కోసం తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యేవారు. ఈ విషయాన్ని కాలనీవాసులు తెదేపా పార్లమెంట్ కార్యదర్శి నిరుగంటి చంద్రశేఖర్ మరియు కూటమి నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలోని విద్యుత్ స్తంభాల సమస్య ను కూటమి నాయకులు మంత్రి సవతమ్మ దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి తక్షణమే షిరిడి నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి కాలనీ వాసులకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యుత్ అధికారులు మరియు కూటమి నాయకులు ఆధ్వర్యంలో కాలనీలోని పలు వీధుల యందు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు గత దశాబ్దాలుగా ఉన్న విద్యుత్ స్తంభాల సమస్యను పరిష్కరించిన మంత్రి సవితమ్మకు, స్థానిక కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డీ సూరి, ఉపాధ్యక్షుడు ఆకుల రమణ, మాజీ ఎంపీటీసీ కిట్టప్ప, మద్దిలేటి, మోహన, శంకర, ఆది, ధన, శ్రీనివాసులు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ కోసం జీవించిన యోధుడికి కన్నీటి వీడ్కోలు

**- టిడిపి జెండాతో 'టెలిఫోన్' వెంకటరాముడు అంతిమయాత్ర**

**- అలుపెరగని సైనికుడికి నేతల ఘన నివాళులు**

**- కుటుంబాన్ని ఓదార్చిన మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప**





**కొత్తచెరువు,మార్చి24.అక్షర టైమ్స్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం ప్రాణం పెట్టి పనిచేసిన బీఎస్ఎన్ఎల్ 'టెలిఫోన్' వెంకటరాముడు మృతితో పార్టీ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. జీవితాంతం పార్టీని ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించిన అంకితభావ నాయకుడి మృతితో కార్యకర్తలు భావోద్వేగానికి లోనయ్యారు.వెంకటరాముడు భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి, పూలమాలలు సమర్పిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కన్నీటి నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ "పార్టీ కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన నిజమైన సైనికుడు"గా పలువురు కొనియాడారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ, "వెంకటరాముడు లాంటి నిబద్ధత కలిగిన కార్యకర్తలు పార్టీకే బలం. ఆయన పార్టీ కోసం చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి. అలాంటి నాయకుడి లోటు తీరనిది" అని భావోద్వేగంతో పేర్కొన్నారు.అనంతరం ఆయన సతీమణి, ఉపాధ్యాయురాలు లక్ష్మీదేవిని పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో గుండె నిబ్బరంగా ఉంచుకుని ఆయన జ్ఞాపకాలతో ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. కుటుంబ సభ్యులతో పాటు పార్టీ కార్యకర్తలను కూడా ధైర్యం చెప్పారు.వెంకటరాముడు సాధారణ కార్యకర్తగా మొదలై, పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసంతో స్థానికంగా విశేష గుర్తింపు పొందారు. పార్టీ కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే ఆయన, కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మాజీ జెడ్పీటీసీ గఫూర్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పత్తిపాటి రఘుపతి, గోరంట్ల మండల టిడిపి మాజీ కన్వీనర్ పులేరు సుబ్రహ్మణ్యం, లోచర్ల పెద్దన్న, లింగారెడ్డిపల్లి నరసింహులు (జంబుర్), వడ్డే శంకర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# పేదలకు గూడు, భూమి కావాలి  రెవెన్యూ కార్యాలయం ముట్టడి

- పేదల హక్కుల కోసం పోరాటం --

ముదిగుబ్బలో సిపిఐ ఆందోళన

- భూమాఫియా అరికట్టాలని డిమాండ్ --

స్మశానవాటికల ఏర్పాటుకు పిలుపు

- ఇల్లు, భూమి, పెన్షన్లపై సిపిఐ గళం --

ముదిగుబ్బలో నిరసన





**ముదిగుబ్బ,మార్చి24.అక్షర టైమ్స్:** ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలతో పాటు భూమిలేని పేదలకు సాగుభూమి కూడా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం ముదిగుబ్బ రెవెన్యూ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో వేలాది నిరుపేదలు సొంత గూడు లేక అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయడమే కాకుండా అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారికి బాడుగను కూడా ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.గత వైసిపి ప్రభుత్వ కాలంలో సుమారు 2000 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ, వాటిలో 70 శాతం మందికి ఊరికి దూరంగా అనుకూలం కాని ప్రాంతాల్లో స్థలాలు ఇవ్వడంతో ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణం జరగలేదని విమర్శించారు. కాబట్టి మండల కేంద్రానికి సమీపంలో కబ్జాదారుల చేతుల్లో ఉన్న భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున స్థలాలు కేటాయించి, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని తెలిపారు. అదేవిధంగా గత మూడేళ్లుగా వేలాది మంది కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క పింఛను కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. మండలంలో కొనసాగుతున్న భూమాఫియాను అరికట్టాలని, గ్రామాల్లో స్మశానవాటికల కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే స్మశానవాటికల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శులు తిప్పయ్య, ఈశ్వర్ నాయక్, రైతు సంఘం నాయకులు డాబా రామకృష్ణ, స్థానిక నాయకులు రాధాకృష్ణ, శంకర, తుమ్మల చిన్నప్ప, లింగుట్ల వెంకట రాముడు, ఎల్ రామకృష్ణ, చెన్నప్ప, చాంప్లా నాయక్, ముత్తులూరి మధు, గంగులప్ప, ఏ రామంజి, సరస్వతి భాయ్, ముత్యాలు భాయ్, సన్నాభాయ్, వేలూరు వెంకటేశు, టైలర్ వెంకటేష్, ధర్మే నాయక్, వెంకటేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పామిడిలో కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న నైరుతిరెడ్డి





**పామిడి,మార్చి24.అక్షర టైమ్స్:** స్థానిక పామిడి పట్టణం పంచాయతీ పరిధిలోని తిరుమల ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన కొండాపురం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు గొర్ల సుంకన్న మనవరాలు కేశఖండన కార్యక్రమంలో జిల్లా వైయస్సార్సీపీ ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, అలాగే వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పెమ్మక చెన్నకేశవరెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నైరుతిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, వైసిపి పట్టణ మండల కన్వీనర్లు నాగూర్ ఈశ్వర్ రెడ్డి, రామకృష్ణ నాయక్, మాజీ సర్పంచ్ దేవేంద్ర యాదవ్, మాజీ సర్పంచ్ భయపరెడ్డి, ఎర్రపరెడ్డి, నీలూరు.హరినాథరెడ్డి,కోటకొండ నరసింహులు, బూర్గులశివ, మీసాల రామచంద్ర, రంగనాయకులు, వెంకటగుప్తా, ఓబులేసు,ఎల్లప్ప తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా వ్యాలీగ్రీన్ అధినేత జన్మదిన వేడుకలు

- సరికొత్త బ్రాండ్ లోగో ఆవిష్కరణ





**పామిడి,మార్చి24.అక్షర టైమ్స్:** గుంతకల్ నియోజకవర్గం, పామిడి మండలంలోని గజరాంపల్లి గ్రామంలో మహిళాభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వ్యాలీ గ్రీన్ గార్మెంట్ ఫ్యాక్టరీ అధినేత పెరుమాళ్ల జీవానందరెడ్డి 47వ జన్మదిన వేడుకలు మంగళవారం గార్మెంట్ ఫ్యాక్టరీ నందు అభిమానులు, వర్కర్లు,పలువురు రాజకీయనాయకుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. జీవానంద రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన యొక్క సేవ స్ఫూర్తిని మరియు దశాబ్ద కాలపు కిందటి నుంచి ఆయన చేసిన సేవలను,పలువురు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు కొనియాడారు. ఆయన జన్మదిన సందర్భంగా ప్రారంభ దశ నుంచి ఇప్పటివరకు ఆయన చేసిన సేవా కార్యక్రమాలతో కూడిన వీడియో డిజిటల్ స్క్రీన్ పై ప్రదర్శనలు చూపించి అందరిని ఆకట్టుకుంది. ఆయన జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయన పెద్ద కుమారుడు మహానందరెడ్డి చేతులమీదుగా గార్మెంట్ ఫ్యాక్టరీలో తయారవుతున్న దుస్తులకు సంబంధించిన సరికొత్త బ్రాండ్ లోగోను ఆవిష్కరించడం జరిగింది. ఈ బ్రాండ్ దేశంలోని పలు అత్యున్నత బ్రాండ్లతో పోటీపడుతూ అత్యున్నతమైన బ్రాండ్ గా రూపాంతరం చెందాలని అందరూ ఆకాంక్షించారు. అదేవిధంగా జన్మదినం సందర్భంగా పెరుమాళ్ళ జీవనందరెడ్డి గారికి 47 కేజీల కేకు ను కట్ చేసి అభిమానులు జన్మదిన వేడుకలను జరిపించారు. అభిమానులు రాజకీయ నాయకులు పుష్పగుచ్చమలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆతిథ్యం స్వీకరించి వెళ్లడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మహిళా అభిమానులు మరియు ఫ్యాక్టరీల్లో వివిధ విభాగాల లో పనిచేస్తున్నటువంటి మహిళలు అందరు సంతోషకరంగా నృత్యాలు చేసి తమ అభిమానాన్ని వ్యక్తపరచుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు పిజేఆర్ అభిమానులు వ్యాలీ గ్రీన్ గార్మెంట్ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కురుగుంట విద్యుత్ లైన్ మెన్ కక్ష సాధింపు .?

- ఇందిరమ్మ కాలనికి చెందిన ఎరుకుల సావిత్రి ఇంటికి అక్రమంగా విద్యుత్ కనెక్షన్ తొలగించిన వైనం

- అధికారుల కుమ్మక్కుతో నిరుపేద మహిళా వినియోగదారురాలికి అన్యాయం



**అనంతపురం/రూరల్,మార్చి24.అక్షర టైమ్స్:** ఇందిరమ్మ కాలనిలో విద్యుత్ శాఖాధికారుల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఓ మహిళా వినియోగదారురాలి విద్యుత్ సర్వీస్ కనెక్షన్ను ‘ సదరు లైన్ మెన్ తొలగించడమైనది ఎందుకు తొలగిస్తున్నావు అని బాధితురాలు ప్రశ్నించినందుకు సదరు మహిళపై లైన్ మ్యాన్ దుర్భాషలాడటం స్థానికంగా చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే కురుగుంట గ్రామంలోని డోర్ నంబర్ 591లో గత 2014 నుండి నివసిస్తున్న ఎరుకల సావిత్రి, భర్త వీరేష్ దంపతులకు సర్వీస్ నెంబర్: 7124417002864 తో విద్యుత్ కనెక్షన్ ఉంది. అయితే, స్థానిక లైన్ మ్యాన్ ఓబులేష్ ఇతరులతో కుమ్మక్కై, ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే వీరి సర్వీస్ను అక్రమంగా నిలిపివేశారు బాధితురాలు కన్నీటి పర్యంతం అవుతూ సార్ దయచేసి సర్వీస్ ను నిలిపివేయద్దని వేడుకుంటున్న కనికరించకుండా”నేను చేసిందే వేదం, నీకు చేతనైంది చేసుకోపో” అంటూ బహిరంగంగా బెదిరింపులకు పాల్పడ్డాడు.జరిగిన సంఘటనపై బాధితురాలు కురుగుంట ఏఈకి రాతపూర్వకంగా అర్జీ ఇచ్చిన ఎటువంటి స్పందన లేకపోవడంతో దిక్కుతోచని ఆ బాధితురాలు కుటుంబం ఈరోజు నగరంలోని యస్ ఈ ఆఫీసులో లైన్మెన్ ఓబులేసు పై ఫిర్యాదు చేశారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా నా విద్యుత్ సర్వీసింగ్ తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని మా ఇంటికి విద్యుత్తు కనెక్షన్ పునరుద్ధరించాలని బాధితురాలు కుటుంబం కోరుకుంటుంది.ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## పెండింగ్ క్లెయిమ్‌లకు వెంటనే చెల్లింపులు చేయాలి : కార్మికుల ఆగ్రహం

- పాత పథకాలు కొనసాగించాలని డిమాండ్

- ఏప్రిల్ 6న పుట్టపర్తి కలెక్టరేట్ వద్ద ధర్నాకు పిలుపు



**ముదిగుబ్బ,మార్చి24.అక్షర టైమ్స్:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే చెల్లించాలని, అలాగే పాత సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఏప్రిల్ 6న పుట్టపర్తి కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముదిగుబ్బ మండలంలో ఈ డిమాండ్లకు మద్దతుగా భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి అంకె ముత్యాలు, మండల కన్వీనర్ బాబ్జాన్, కో–కన్వీనర్ టైలర్ ముస్తఫా, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నాయకులు పిలుపునిచ్చారు.

## కమ్యూనిస్టు యోధులు కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి ఆశయాలు కొనసాగిద్దాం

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి జాఫర్

- తృతీయ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం





**యాడికి,మార్చి24.అక్షర టైమ్స్:** పేదల పక్షపాతి బడుగు బలహీన వర్గాల కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి ఆశయాలు కొనసాగిద్దాం అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి జాఫర్ పేర్కొన్నారు. మండలంలోని వేములపాడు గ్రామంలో కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు వికె ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన స్వగృహం ఆవరణంలో , మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు అభిమానులు రైతులు కార్యకర్తలు కమ్యూనిస్టు యోధుడు దివంగత కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి అబ్దుల్ రజాక్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి జాఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సి జాఫర్ మాట్లాడుతూ కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు ఉద్యమంపై ఆకర్షితులై అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ లో క్రియాశీలకంగా పనిచేశారు యాడికి మండలంలోని వేములపాడు గ్రామ పంచాయతీ సర్పంచుగా సొసైటీ సింగిల్ విండో అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారని, భూస్వామ్య పెత్తందారులకు ఆ ప్రజాస్వామిక పాలకులకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలలో ముందు వరుసలో నిలిచారన్నారు అమరజీవి కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి గారి స్ఫూర్తితో ఆ కుటుంబం మొత్తం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో భాగమైందన్నారు. మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదాతలు 72 మంది రక్తదానం చేశారు. అనంతరం స్వచ్ఛంద సేవకులు, సేవా కార్యక్రమాలు పలు సేవలు అందించిన వారందరికీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య సీనియర్ నాయకులు ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మార్పు డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి పెద్దవడుగూరు మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్, సిపిఐ నాయకులు శ్రీరాములు, ఓబి రెడ్డి, నీలూరు లక్ష్మయ్య సర్పంచు ఓంకార్ మ్మ శ్యామ్ సుందర్ నాయుడు, జూటూరు బషీర్, గుత్తి కార్యదర్శి రాందాస్ నారాయణ చిన్న కుల్లాయి రెడ్డి జూటూరు అర్షద్ కుల్లాయి రెడ్డి సాంబశివుడు, రసూల్ వీకే అభిమానులు సిపిఐ నాయకులు రైతులు పాల్గొన్నారు

## ఆర్డిటీ యఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ విజయోత్సవం : ముదిగుబ్బలో సంబరాలు





**ముదిగుబ్బ,మార్చి24.అక్షర టైమ్స్:** గ్రామీణాభివృద్ధికి దశాబ్దాలుగా సేవలందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్.డి.టీ) కు (యఫ సి ఆర్ ఏ )విదేశీ నిధుల నియంత్రణ చట్టం అనుమతి పునరుద్ధరించబడటంతో ముదిగుబ్బలో ఉత్సవ వాతావరణం నెలకొంది. మంగళవారం ఆర్‌డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ప్రజా ఉద్యమానికి ఇది గొప్ప విజయ ఘట్టమని తెలిపారు. ఈ సందర్భంగా ముదిగుబ్బలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో ఈ విజయాన్ని సాధించామని నాయకులు పేర్కొన్నారు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులు, పలు సామాజిక సంస్థలు, జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గత ఏడాది పాటు సాగిన నిరంతర పోరాటానికి ఇది ఫలితమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండల టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్, జనసేన మండల నాయకులతో పాటు కూచు సోము, గోనుగుంట్ల సూరి, గ్రామాధ్యక్షులు రఫీ,ఉత్తమ నాయుడు, ఆనందు,చరణ్, వినయ్, గుత్తా సూరి,గుత్తా కార్తీక్,బాలచంద్ర, రంగనాయకులు,ఐటీడీపీ గురు, ఎన్ఎస్పి కొట్టాల చంద్ర,బాలరాజు, అమరేశ్వర్ రెడ్డి,నందా,కొలసాని చంద్ర నరసింహులు,జేబి ఉల్లా, స్టూడియో అశోక్,బాలకృష్ణ, చిన్న ఉత్తప్ప,గాండ్ల చలపతి,హరి,ఏవి పల్లి,సీనా నాయక్, దొరిగిల్లు శంకర్,కుల్లాయప్ప నాయక్, పెద్ద నారాయణస్వామి,మల్లెల నారాయణస్వామి,నరేంద్ర, రామ్మోహన తదితరులు పాల్గొన్నారు కూటమి నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏ డి సి సి బ్యాంక్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వీరాంజనేయులు పర్యటన



**రొళ్ళ,మార్చి24.అక్షర టైమ్స్:** మండల కేంద్రం నందు మంగళవారం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు పామిడి వీరాంజనేయులు వాల్మీకి కిరణ్ బాబు అన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి కిరణ్ బాబు మాట్లాడుతూ ఏ డి సి సి బ్యాంక్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు పామిడి వీరాంజనేయులు తన కుమార్తె వివాహ పత్రికలను స్నేహితులకు,బంధువులకు పార్టీ కార్యకర్తలకు, అదేవిధంగా ఆత్మీయులకు వివాహ పత్రికలను అందించి తప్పకుండా తన కుమార్తె వివాహానికి తప్పకుండా రావాలని అందర్నీ కోరరాని వాల్మీకి కిరణ్ బాబు అన్నారు. అదేవిధంగా ఎడిసిసి బ్యాంక్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు వీరాంజనేయులు రొళ్ళ వాల్మీకి కిరణ్ బాబు శాలువ, పూలమాలతో సత్కరించారు. ఏ డి సి సి బ్యాంకు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు పామిడి వీరాంజనేయులు వెంట స్నేహితులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ గ్రామదేవత దేవర





**పామిడి,మార్చి24.అక్షర టైమ్స్:** గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలంలోని వంకరాజుకాలవ గ్రామంలో మంగళవారం పెద్దమ్మదేవత యొక్క గ్రామదేవర గ్రామస్తులు ఐక్యమత్యంతో ఘనంగా నిర్వహించారు.ప్రజల ఆహ్వానం మేరకు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మికసంక్షేమశాఖ బోర్డు అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు పుష్కలంగా పండాలని, ఇలాగే ఐకమత్యముగా ప్రశాంతంగా సుఖసంతోషాలతో గ్రామస్తులు ఉండాలని పెద్దమ్మ దేవతను కోరుకోవడం జరిగింది.ఈకార్యక్రమంలో పామిడి మండలం టిడిపి నాయకులు మాజీ ఉప మండలాధ్యక్షుడు పెరమసాని రామాంజనేయులు, మాజీ మునిసిపల్ చైర్మన్ గౌస్ పీరా, వీరప్ప, సుబ్రహ్మణ్యం, ఆనంద్, సుదర్శన్,గోమాతి శంకర్, తదితరకార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి



**పెద్దవడుగూరు,మార్చి24.అక్షర టైమ్స్:** మండల పరిధిలోని గుత్తి అనంతపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు జిల్లా ఎన్రోల్మెంట్ డ్రైవ్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖధికారులు రాముడు గురు ప్రసాద్ మాట్లాడుతూ 6 నుంచి14 ఏళ్ల వయసుగల బాల బాలికలం తా ఉచిత పాఠశాల విద్య అభ్యసించాలన్నారు. ఇది కాదని బడి ఈడు పిల్లలను ఎక్కడైనా పనిలో ఉంచితే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. బాల్యాన్ని హరించే హక్కు తల్లిదండ్రులకు కూడా లేదన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన, ఉపాధ్యాయుల పైన, సంబంధిత అధికారుల పైన ఉందన్నారు. బడిలో చేర్పించడం కోసం ప్రతి బిడ్డను పాఠశాలలో చేర్పించే కార్యక్రమం తీసుకుంటున్నామని, ప్రస్తుతం బాలల కోసం విద్యపై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపడుతుందన్నారు. వేలాది కోట్లు ఖర్చు చేస్తూ పాఠశాలలను మౌలికంగా అభివృద్ధి చేస్తూ సాంకేతికంగా డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిన నేపథ్యంలో బడి ఈడు బాల బాలికలంతా బడిలోనే ఉండాలని అన్నారు కార్యక్రమంలో విద్యార్థుల విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## గుంతకల్ పట్టణం పోటర్ లైన్ ఏరియా నందు పర్యటించిన మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి





**గుంతకల్,మార్చ్24.అక్షర టైమ్స్:**–(ప్రతినిధి గుమ్మనూరు హరి) గుంతకల్ పురపాలక సంఘం నందు 35వ వార్డ్ పోటర్ లైన్ ఏరియా నందు పర్యటించిన మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి వార్డు నందు నూతనంగా వేసిన సిసి రోడ్డు పరిశీలించి అలాగే వార్డు సమస్యలు గురించి తెలుసుకున్నారు అనంతరం వార్డులో వార్డ్ డ్రై వాటర్ డిస్పోజన్ సమస్యలను పరివేక్షించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి అలాగే ఏరియా నందు సిసి రోడ్లో గాని ఏరియాలో గాని ఎటువంటి సమస్యలు ప్రజలకు రాకూడదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ తో పాటు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

## పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్లు,మార్చ్24.అక్షర టైమ్స్:–(ప్రతినిధి గుమ్మనూరు హరి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి తో కలిసి గుంతకల్ పట్టణం లో 9 వ వార్డు లో ఉన్నటువంటి రాజేంద్రప్రసాద్ మునిసిపల్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాఠశాల నందు పర్యటించి విద్యార్థులకు సరైన విద్య మరియు నాణ్యమైన భోజనం అందుతుందా లేదా అని పాఠశాల యాజమాన్యాన్ని మరియు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం విద్యార్థులకు భోజనం వడ్డించి అలాగే విద్యార్థులతో పాటు భోజనం కలిసి చేశారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్యార్థులకు అత్యున్నత ప్రయాణాలతో స్కూల్ కిట్ ను అందించడం జరిగినది అదేవిధంగా ప్రతి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టారని కచ్చితంగా పాఠశాలలో విద్యార్థులకు విద్య మరియు నాణ్యమైన భోజనం అందించాలని తెలియజేశారు, ఈ సందర్భంగా స్కూల్ యాజ మాన్యానికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కూటమి నాయకులతో పాటు కార్యకర్తలు కలిసి విద్యార్థులతో భోజనం చేశారు గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అనంతపురం టిడిపి పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు తో పాటు టిడిపి కార్యకర్తలు నాయకులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కేంద్ర నిర్ణయంపై ఆనందం -- ముదిగుబ్బలో కూటమి నాయకుల పాలాభిషేకం



**ముదిగుబ్బ,మార్చి24.అక్షర టైమ్స్:** రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మంచో ఫెర్రర్ స్థాపించిన ఆర్ డి టీ సంస్థ( యఫ్ సి ఆర్ యల్ ) ను రెన్యువల్ చేస్తూ కేంద్రం మరియు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పడం తో ముదిగుబ్బ మండలంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నరేంద్ర మోడీ , అమిత్ షా , చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ , నారా లోకేష్ , మంచో ఫెర్రర్ చిత్రపటాలకు,ముదిగుబ్బ మండల కూటమి నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ ముదిగుబ్బ మండల కన్వీనర్ కరణం ప్రభాకర్ నాయుడు , రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి బాసినేని రమేష్ బాబు , ముదిగుబ్బ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిన్నగాని నరసింహ యాదవ్ ,సోమల ప్రకాష్ బాబు , కోట్ల బాబి , జనసేన ముదిగుబ్బ మండల కన్వీనర్ గుర్రం జయచంద్ర , మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొనడం జరిగింది